RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 86 | పేజీలు : 4 | ఆదివారం 27 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం.. దర్యాప్తులో భాగస్వామ్యం కోరుతున్న పైలట్లు



పల్లె పండుగ 3.0

ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన

ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం

గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు

పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే

సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు



అమరావతి

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా - మిగతా3లో

బీఆర్ఎస్‌పై ప్రజలకు ప్రేమ తగ్గలేదు



- కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌లో ఒక్క ఇటుక కూడా వేయలేదు
- శాంతిభద్రతలు సైతం సరిగా లేవు
- పోలీసులు కూడా కాంగ్రెస్ నేతల మాటలే వింటున్నారని ఆరోపణ
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్

బీఆర్ఎస్‌కు అధికారం మాత్రమే పోయిందని.. పార్టీ పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ ఇంకా తగ్గలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. శంషాబాద్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌లో ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు. శాంతిభద్రతలు సైతం సరిగా లేవని.. పోలీసులు కూడా కాంగ్రెస్ నేతల మాటలే వింటున్నారని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు చాలా - మిగతా3లో

ఆర్టీఐ పరిధి నుంచి 'లా అండ్ ఆర్డర్' శాఖకు

మినహాయింపు..


- విజయ్ సర్కార్ సంచలన నిర్ణయం
- తమిళనాడులో కీలకమైన పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) విభాగానికి ఆర్టీఐ నుంచి మినహాయింపు
- ఇంటెలిజెన్స్, భద్రతా సంస్థగా వర్గీకరిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్
- సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఈ వివాదాస్పద నిర్ణయం తీసుకుంది
- మత ఘర్షణలు, కస్టడీ మరణాల సమాచారంపై ఇకపై గోప్యత



'మేక్ ఇన్ ఇండియా'తో


వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి సాధించాలి

- చిప్స్ నుంచి ఆయుధాల వరకు.. ఇక్కడే తయారు చేయగలిగితే బయట కొనడం ఎందుకు?: రాజ్‌నాథ్ సింగ్
- భవిష్యత్ యుద్ధాలు టెక్నాలజీ ఆధారితంగానే ఉంటాయన్న రాజ్‌నాథ్
- 5వ తరం యుద్ధాలకు భారత్ సిద్ధమవుతోందన్న రక్షణ మంత్రి
- రక్షణ రంగంలో కీలకమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టామని వెల్లడి



తెలంగాణలో కొత్త బార్‌లకు గ్రీన్ సిగ్నల్

- అత్యధికంగా హైదరాబాద్‌లోనే.. ఎన్నంటే?
- తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 41 కొత్త బార్ లైసెన్స్‌ల జారీకి నోటిఫికేషన్ విడుదల
- వీటిలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అత్యధికంగా 14 బార్‌లు
- జనాభా ఆధారంగా బెసిక్ ఎక్సైజ్ టాక్స్ స్లాబ్‌లు నిర్ణయించారు
- ఒక్కో దరఖాస్తుకు రూ.1 లక్ష రుసుముతో, అర్హత కలిగిన వారు 2026 అక్టోబర్ 12 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు



హైదరాబాద్

తెలంగాణలో బార్ లైసెన్స్‌ల జారీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 41 బార్ లైసెన్స్‌లను నోటిపై చేసినట్లు ఎక్సైజ్ శాఖ వెల్లడించింది. జనాభా ఆధారంగా నిర్ణయించిన బేసిక్ ఎక్సైజ్ టాక్స్ స్లాబ్ ప్రకారం దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.1 లక్ష దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తులకు 2026 అక్టోబర్ 12 చివరి తేదీగా ప్రకటించారు.

హైదరాబాద్ పరిధిలో 14 బార్లు గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్ పరిధిలోని తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (ఙజఖ=)లో అత్యధికంగా 14 బార్‌లను నోటిపై చేశారు. ఈ ప్రాంతానికి దీజు స్లాబ్‌లను వర్తింపజేశారు. మొత్తం 41 బార్‌లలో అత్యధిక సంఖ్య హైదరాబాద్ కోర్ జనాభా ఆధారంగా స్లాబ్ రేటును రూ.44 లక్షలుగా నిర్ణయించారు. ఇతర ప్రాంతాల్లో రూ.30 లక్షలు, రూ.42 లక్షల స్లాబ్‌లను వర్తింపజేశారు. మొత్తం 41 బార్‌లలో - మిగతా3లో

కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం



- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా విశాఖలో ఎన్డీఏ సమన్వయ సమావేశం
- కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలన్న పల్లా
- గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం
- అనుకూలమైన అభ్యర్థులను గుర్తించాలని సమావేశంలో కీలక నిర్ణయం
- టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు

భారత రైల్వేలో కొత్త శకం

- దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా
- దేశంలో తొలిసారిగా పరుగులు తీసిన ఎల్ఎన్‌జీ రైలు
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం
- ఈ పర్యటనలో రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం

ఆదివారం 27 సెప్టెంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

భారత ఎలక్షన్ నిర్ణయాలపై...రఘువీరుని నిరసన..!!

.....సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో నిరసన.

మడకశిర సెప్టెంబర్ 27 సీమ వార్త సాయంకాలం.



శ్రీ సత్య సాయి జిల్లా ?మడకశిర మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన ప్రారంభించిన సి డబ్ల్యూ సి సభ్యులు ఎన్. రఘువీరా రెడ్డి.?కేంద్ర ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న పలు నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమంటూ మండిపడ్డ రఘువీరా రెడ్డి. నీరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్ , కన్వీనర్లు మంజునాథ్, బాబు, నాగరాజు, గౌడప్ప, గురుమూర్తి, లోకేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ మల్లికార్జున, బూదిపల్లి నాగభూషణ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని?ఈసీ వైఖరికి వ్యతిరేకంగా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణుల పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ప్రపంచం గుర్తించేలా... తిమ్మమ్మ మర్రిమాను వేడుకలు..!!

.....తిమ్మమ్మ మర్రిమాను వేదికగా అంగరంగ వైభవంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు.

.....కదిరి నియోజకవర్గాన్ని టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తాం.

..... ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్.



నంబులపూలకుంట: సెప్టెంబర్ 27 (సీమవార్త): సాయంత్రం.

ప్రపంచ పర్యాటక దినోత్సవం--2026 సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రకృతి, పర్యావరణం, చారిత్రక మరియు వారసత్వ సంపదను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు తిమ్మమ్మ మర్రిమానును అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు.మూడు కిలోమీటర్ల ఎకో అండ్ హెరిటేజ్ వాక్ ప్రపంచ పర్యాటక దినోత్సవంలో భాగంగా తిమ్మమ్మ మర్రిమాను ప్రధాన ద్వారం నుంచి ఈశ్వరమలై కొండ వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర ఎకో అండ్ హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ శ్యాం ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు.ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ ప్రాధాన్యత, స్థానిక వారసత్వ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రజలకు తెలియజేస్తూ వాక్ కొనసాగింది. విద్యార్థులు, అధికారులు, వాలంటీర్లు, పర్యాటకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఏఐ స్కానర్ ఆవిష్కరణ

తిమ్మమ్మ మర్రిమాను ప్రధాన ద్వారం వద్ద పర్యాటకులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమాచారాన్ని అందించేందుకు ఏర్పాటు చేసిన అస్క్ ఐ స్కానర్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. తిమ్మమ్మ మర్రిమాను ప్రత్యేకత, పరిసర ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలకు సంబంధించిన సమాచారాన్ని సందర్శకులకు సులభంగా అందించేలా ఈ సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈశ్వరమలై కొండపై బెలూన్ సెర్మనీ ఎకో అండ్ హెరిటేజ్ వాక్ అనంతరం ఈశ్వరమలై కొండపైకి చేరుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు అక్కడి ప్రకృతి అందాలను వీక్షించారు. అనంతరం నిర్వహించిన బెలూన్ సెర్మనీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రంగురంగుల బెలూన్లను గాలిలోకి ఎగురవేసి ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు.బొటానికల్ గార్డెన్ ఏర్పాటుకు భూమిపూజ తిమ్మమ్మ మర్రిమాను ప్రధాన ద్వారం ఎదురుగా పర్యాటక అభివృద్ధిలో భాగంగా బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేయడానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ నిర్వహించారు. స్థానిక వృక్షజాలం, ప్రకృతి పరిరక్షణ, పర్యాటక ఆకర్షణలను దృష్టిలో ఉంచుకుని ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు.

సందర్శకుల నుంచి అభిప్రాయాల సేకరణ

తిమ్మమ్మ మర్రిమాను ప్రాంతంలో పర్యాటకుల అనుభవాలు, సూచనలు, అభిప్రాయాలను తెలుసుకునేందుకు వాలంటీర్ల ద్వారా స్లిప్పులు పంపిణీ చేసి అభిప్రాయాలను సేకరించారు. ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ ఎఫ్.ఈ.ఎస్ ఆధ్వర్యంలో ప్రకృతి పరిశీలన, పర్యాటకుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. పర్యాటక ప్రాంతంలో మరిన్ని సౌకర్యాలు, ప్రకృతి పరిరక్షణ, పరిశుభ్రత, మౌలిక వసతులు తదితర అంశాలపై సందర్శకుల అభిప్రాయాలను నమోదు చేశారు.ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధాన వేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ పర్యాటక చైతన్య గీతానికి మానస బృందం అందించిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే బాబు బాలాజీ బృందం - మిగతా3లో









అభివృద్ధే మా అజెండా..!!

...ప్రజలతోనే కూటమి ప్రభుత్వం.. ప్రజల కోసమే పాలన

....ప్రతి కుటుంబానికి సంక్షేమం.. ప్రతి గ్రామానికి అభివృద్ధిలి

....హింసను ప్రేరేపించడం మా విధానం కాదు.

....25 ఎకరాల్లో త్వరలో ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

....మహాదేవపల్లిలో రూ.45 లక్షలతో అభివృద్ధి పనులకు త్వరలో భూమిపూజ

పెనుకొండ సెప్టెంబర్ 27 సీమ వార్త సాయంత్రం.



ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి, అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు. ప్రజలతోనే కూటమి ప్రభుత్వం.. ప్రజల కోసమే పాలన సాగుతోందని తెలిపారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డు షీఫారం , మహాదేవపల్లిలో మంత్రి సవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడి, పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గత రెండున్నరేళ్లుగా ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్నామని, ప్రజాస్వామ్యబద్ధంగానే ఎన్నికలకు వెళ్లి ప్రజలను ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలకు సంబంధించి చట్టం తన పని తాను చేసుకుపోతోందని మంత్రి అన్నారు. అవినీతి, స్కాములకు పాల్పడిన వారే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోరాదని, చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎక్కడా ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించలేదని మంత్రి స్పష్టం చేశారు. ఏ నాయకుడినైనా, - మిగతా3లో

పగ ను పెంచిన పాత కక్షలు... "పంకా" నేత పై దాడి..!!

వైసిపి పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి పై హత్యాయత్నం.

మాస్కులు ధరించి వచ్చి, కళ్ళల్లో కారం చల్లి, రాళ్లతో తలపై దాడి చేసి పరార్.

జిల్లా సరిహద్దు దాటుతున్న నిందితులను... గంటల వ్యవధి లోనే పట్టుకున్న గోరంట్ల పోలీసులు..??

దాడి చేసిన ఐదుగురు గోరంట్ల మండల వాసులేనా..!!

ప్రాణాపాయ స్థితిలో బెంగళూరులో చికిత్సలు పొందుతున్న రాజారెడ్డి.



గోరంట్ల సెప్టెంబర్ 27 సీమ వార్త సాయంత్రం.

వ్యక్తిగత పాత కక్షలు పెట్టుకున్న కొందరు ఆ కక్షలను తీర్చుకోవాలనే ఉద్దేశంతో వ్యూహాత్మకంగా వ్యక్తిపై హత్యాయత్నం చేసిన సంఘటన తీవ్ర సంచలనంగా మారింది. ఇలాంటి సంఘటన గోరంట్ల పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో గోరంట్ల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు చిట్టిపీ రాజారెడ్డి పై ఐదుగురు ముఠా దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. అయితే దాడి చేసిన నిందితులు జిల్లా సరిహద్దు దాటి పారిపోతుండగా వేకవంతంగా స్పందించిన గోరంట్ల పోలీసులు గంటల వ్యవధిలోనే శ్రీ సత్య సాయి జిల్లా సరిహద్దు కుక్కంటి క్రాస్ వద్ద నిందితులు కారులో పారిపోతుండగా వలపన్ని పట్టుకున్నట్లు సమాచారం. వివరాల్లోకెళితే సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు, గోరంట్ల మేజర్ పంచాయితీ తాజా మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి పై దుండగులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. రాజారెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆయన్ను హుటాహుటిన బెంగళూరు లోని హాస్టర్ ఆస్పత్రికి తరలించారు. వైసిపి నేత రాజారెడ్డి గోరంట్ల పట్టణ - మిగతా3లో



సీమ వార్త సాయంకాలం
ఆదివారం 27 సెప్టెంబర్ 2026

అభివృద్ధే మా అజెండా..!!



-మొదటిపేజీ తరువాయి

కార్యకర్తనైనా హింసకు ప్రేరేపించేలా తమ నాయకులు మాట్లాడలేదన్నారు. హింసను ప్రేరేపించడం తమ విధానం కాదని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ముందుకు సాగడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

అభివృద్ధి పనులకు పెద్దపీట

పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. మహాదేవపల్లిలో సుమారు రూ.45 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు త్వరలో భూమిపూజ చేయనున్నట్లు చెప్పారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు అనంతరం పలువురు లబ్ధిదారులకు ఇంటి పొజిషన్ పత్రాలను మంత్రి అందజేశారు. మహాదేవపల్లికి సంబంధించిన బ్రిడ్జి సమస్యను త్వరలో పరిష్కరించి, బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అమృత్ 2 పథకం ద్వారా మున్సిపాలిటీ లో రూ.100 కోట్లతో ఇంటింటికీ మినరల్ వాటర్ అందించే కార్యక్రమాన్ని



చేపడుతున్నామని మంత్రి తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రచార ఆర్భాటానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదని మంత్రి సవిత అన్నారు. గతంలో పాస్‌బుక్కులు, సర్వే రాళ్లపై రాజకీయ గుర్తులు వేసిన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం మాత్రం రాజకీయ ప్రచారానికి కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు, పథకాలు అందించడానికే ప్రాధాన్యం ఇస్తోందన్నారు.షీ ఫారం వద్ద సుమారు 25 ఎకరాల్లో హౌసింగ్ పట్టాలు అందజేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, గృహ వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.కియా పరిశ్రమ కారణంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు. పరిశ్రమల అభివృద్ధితో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉందన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులకు అండగా 'తల్లికి వందనం' వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి







లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా కొనసాగిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ప్రపంచం గుర్తించేలా...

తిమ్మమ్మ మర్రిమాను వేడుకలు..!!

-మొదటిపేజీ తరువాయి

ఆధ్వర్యంలో లేపాక్షి విశిష్టతను తెలియజేస్తూ నిర్వహించిన ప్రత్యేక నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. శ్రీ సత్యసాయి జిల్లా పర్యాటక ప్రాంతాల కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రకృతి, చారిత్రక, ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేసేలా రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలు, వాటి చారిత్రక మరియు సహజ ప్రాధాన్యతలను ప్రజలకు పరిచయం చేసేలా ఈ పుస్తకాన్ని రూపొందించారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.కదిరి నియోజకవర్గాన్ని టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తాం: కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను వంటి ప్రాంతంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కదిరి నియోజకవర్గంలో అనేక ప్రకృతి, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలు ఉన్నాయని, వాటిని గుర్తించి సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కదిరి నియోజకవర్గాన్ని ఒక టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేసే దిశగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృషి చేస్తున్నారని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలను మెరుగుపరిచి మరింత మంది పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రపంచానికి తిమ్మమ్మ మర్రిమాను ప్రత్యేకతను చాటాలి: ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఇంత ఘనంగా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన తిమ్మమ్మ మర్రిమాను ప్రత్యేకతను ప్రపంచవ్యాప్తంగా మరింతగా చాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి ప్రసాదించిన ఇలాంటి అరుదైన సంపదను సంరక్షిస్తూ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ

తిమ్మమ్మ మర్రిమాను అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. తిమ్మమ్మ మర్రిమానును అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా యంత్రాంగం, పర్యాటక, అటవీ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.స్థానికుల సహకారం ఎంతో కీలకం తిమ్మమ్మ మర్రిమాను అభివృద్ధిలో స్థానికుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. స్థానికులు పర్యాటకులకు సహకరించి పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తే ఈ ప్రాంతానికి వచ్చే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు.పర్యాటకుల సంఖ్య పెరిగితే స్థానికంగా హోటళ్లు, చిరు వ్యాపారాలు, రవాణా, హస్తకళలు తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. తద్వారా స్థానిక యువతకు ఉపాధి లభించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనం కలుగుతుందన్నారు.

పర్యాటక రంగం ద్వారా అభివృద్ధికి అవకాశం

ప్రపంచవ్యాప్తంగా పర్యాటక రంగం అనేక ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే విధంగా కదిరి నియోజకవర్గంలోని సహజ, చారిత్రక, ఆధ్యాత్మిక, వారసత్వ ప్రదేశాలను ఒకే పర్యాటక సర్క్యూట్‌లో అనుసంధానం చేసి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తిమ్మమ్మ మర్రిమాను, పరిసర ప్రకృతి ప్రాంతాలు, చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రదేశాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తే కదిరి నియోజకవర్గానికి పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు లభించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆవుల కళావతి, అటవీ శాఖ, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వాలంటీర్లు, స్థానికులు, పర్యాటకులు తదితరులు పాల్గొన్నారు.

పవన్ తూటాలు జన సైనికులు..!!



జనసేన సిద్ధాంతాలను జనంలోకి తీసుకెళ్దాం.

గోరంట్ల మండలం నుంచి జనసేనలో చేరిన... 50 కుటుంబాలు.

మందలపల్లి లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు.

గోరంటలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ.

హాజరైన.. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్, పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ ప్రసాద్.

గోరంట్ల సెప్టెంబర్ 27 సీమ వార్త సాయంత్రం. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి గారి చేతుల మీదుగా గోరంట్ల మండలం, మందలపల్లి గ్రామంలో ఘనంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ. అనంతరం గారి సమక్షంలో జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. మందలపల్లి గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గోరంట్ల జనసేన నాయకుల ఆధ్వర్యంలో గోరంట్ల నుండి డీజేతో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన రెడ్డి గారు విచ్చేసి జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ చిలకం మధుసూదన రెడ్డి గారు మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

అనంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలు, విధానాల పట్ల









ఆకర్షితులై 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీ చిలకం మధుసూదన రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పెనుగొండ నియోజకవర్గం ఇంచార్జ్ కుమార్ పుట్టపర్తి ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ పుట్టపర్తి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల శివప్రసాద్ జిల్లా కార్యదర్శి సురేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటేష్ జిల్లా పోగ్రామ్ ఇన్ కమిటీ సభ్యుడు పి వెంకటేష్ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి ఎర్రిస్వామి గోరంట్ల మండల అధ్యక్షులు సంతోష్ పెనుగొండ మండల అధ్యక్షులు మహేష్ పెనుగొండ పట్టణకు అధ్యక్షుడు లోకేష్ పెనుగొండ నియోజకవర్గ నాయకుడు అనిల్ కుమార్ గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్ వానవోలు సింగల్ విండో డైరెక్టర్ నాగేష్ బూదిలి సింగల్ విండో డైరెక్టర్ నవీన్ మండల నాయకులు శ్రీనివాసులు గోవిందప్ప వద్దంటే వద్దు గాజుల రమేష్ రాఘవేంద్ర వసీం తిరుపాల్ శ్రీరాములు డల్లే నరేంద్ర హేమంత్ సింగిరెడ్డిపల్లి రమేష్ వీర మహిళ కావేరి. వరలక్ష్మి ఆటో రాజేష్ రమణ రామంజి శంకర దేవుల చెరువు రమేష్ మునీంద్ర సాయి దర్శన్ వికాస్ కొల్లప్ప మంజునాథ్ బాలు రవి మందలపల్లి పంచాయతీ నాయకులు రామంజి మూర్తి భరత్ నరసింహ హరిప్రసాద్ లతో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పగ ను పెంచిన పాత కక్షలు... '

'పంకా" నేత పై దాడి..!!



-మొదటిపేజీ తరువాయి

చివరలోని తన వ్యవసాయ పొలం వద్ద ఉండగా ఐదు మంది గుర్తు తెలియని వ్యక్తులు అక్కడికి వచ్చి ఒకసారిగా కలలో కారం చల్లి తీవ్రంగా దాడి చేయడంతో ఆయన తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో హుటా హుటిన గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సల అనంతరం రాజారెడ్డిని బెంగళూరు తరలించారు. ఆస్పత్రికి చేరుకున్న స్థానిక ఎస్సీఐ రామచంద్ర ఏఎస్ఐ షేక్షావలి వివరాలను నమోదు చేసుకున్నారు. సంఘటన జరిగినప్పుడు ఆ ప్రాంతంలో మరో ఐదు మంది రాజారెడ్డి మిత్రులు ఉన్నప్పటికీ వారికి సైతం కళ్ళ ల్లో కారం చల్లినట్లు తెలిపారు. ఈ సంఘటనపై వెంటనే స్పందించిన సీఐ బోయ శేఖర్ నిందితుల కోసం వేట ప్రారంభించి గంటల వ్యవధిలోనే నిందితులను అదుపులోకి తీసుకోవడం విశేషం. పోలీసుల దర్యాప్తులో వాస్తవ విషయాలు వెలుగు చూడాల్సి ఉంది.

కురుబల ఆణిముత్యం ఉదయశ్రీ

ఘనంగా సన్మానించిన తెదేపా సీనియర్ నేతలు

సోమందేపల్లి సెప్టెంబర్ 27 సీమ వార్త సాయంత్రం. మండలానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మండల కన్వీనర్ కురుబ సిద్దలింగప్ప కుమార్తె ఉదయశ్రీ పీజీ నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి జాతీయ స్థాయిలో 60వ ర్యాంక్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1వ ర్యాంక్ సాధించడం ఎంతో గర్వకారణం.ఈ సందర్భంగా ఉదయశ్రీ నివాసానికి వెళ్లి



ఆమెను తెదేపా రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.సత్యసాయి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన ఉదయశ్రీ విజయం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు.కురుబ సంఘం తరపున ఎల్లవేళలా మీకు మా ఆశీస్సులు, ప్రోత్సాహం ఉంటాయన్నారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆశీస్సులతో ఆమె భవిష్యత్తు మరింత విజయవంతంగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర కురుబ సంఘం నాయకులు సామకోటి ఆదినారాయణ, జిల్లా కురుబ సంఘం నాయకులు తలమర్ల కమ్మన్న , కేసాని ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమడ గూరులో... ఘనంగా మాల పున్నమి వేడుకలు .

అమడగూరు సెప్టెంబర్ 27 సీమ వార్త సాయంత్రం. స్థానిక పోలీస్ స్టేషన్ ముందర ఎస్సీ కాలనీలో సలాది చలపతి లక్ష్మీపతి నాగరాజు శివ మణికంఠ మునికిష్టా రమణ శ్రీనివాసులు భజన నాగరాజు సుందరయ్య మరియు ఇతర కుటుంబ సభ్యులు ఆదివారం నాడు మాల పున్నమి పండుగ సందర్భంగా తమ ఇంటి నుండి జ్యోతుల ఉత్సవాలలో



భాగంగా అమ్మవారికి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి ఖాయ కర్పూరలతో పొట్టేలు బలిదానం చేస్తూ అంగరంగ వైభవంగా మాల పున్నమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బంధువులు శ్రేయోభిలాషులు మండల ప్రజలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

కరువు జిల్లా ప్రకటనకై గోరంట్ల లో జీపు జాత.

గోరంట్ల సెప్టెంబర్ 27 సీమ వార్త సాయంత్రం. ఎలినో ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడక పంటలు పండక భూగర్భ జలాలు అడుగంటి కరువుతో అల్లాడుతున్న సత్యసాయి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అందుకు ప్రజలను చైతన్యపరిచే విధంగా ఆదివారం గోరంట్ల పట్టణ బస్టాండ్ లో సిపిఐ ఆధ్వర్యంలో జిపు జాత కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 30న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద చేపడుతున్న ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. సత్యసాయి జిల్లాకు 20వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి సహాయ చర్యలు చేపట్టాలని తమ డిమాండ్ గా వినిపిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి హరి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కమల్ బాషా గౌస్ కొండ వెంకటేష్ బాబా లక్ష్మీనారాయణ శ్రీనివాసులు రామచంద్ర జడ్పీ శ్రీనివాసులు



రోడ్డుపై కనిపించని ఇసుక ట్రాక్టర్లు
తహశీల్దార్ కు అభినందనల వెల్లువ





రొద్దం, సెప్టెంబర్ 27 (సీమవార్త సాయంకాలం): మండలంలోని పెన్నా నది నుండి రాత్రి పగలు విచ్చలవిడిగా వేలాది ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తూ మండలాలు, నియోజకవర్గాలు దాటి రాష్ట్రాలు దాటించే స్థాయికి అక్రమార్కులు వెళ్లారు. వారిని అరికట్టడంలో మండల పోలీసులు సైతం అలసిపోయారనే విమర్శలు ఉన్నాయి. పెన్నా నది నుండి దాదాపు 60 శాతం ఇసుకను అక్రమార్కులు తోడేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్నా నదిలో బోర్లు వేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న రైతులు తహశీల్దార్ కు, ఎస్ఐకి, జిల్లా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. చివరకు కొందరు రైతులు ఫొటోలు, వీడియోలు, తమను బెదిరించిన వాయిస్ రికార్డింగ్ లతో మండల తహశీల్దార్ ఉదయ్ శంకర్ రాజును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. దీంతో ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి అనుమతి తీసుకున్న తహశీల్దార్, వీఆర్వోలు, వీఆర్ఏలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానిత ప్రాంతాల్లో నిఘా పెట్టించారు. పగలు ఆఫీసులో, రాత్రి రోడ్లపై ఉంటూ ఇంటికి వెళ్లకుండా బాధ్యత వహిస్తున్నారు. పోలీసులకు యూనిఫాం ఉంటుంది కానీ రెవెన్యూ సిబ్బంది సివిల్ డ్రెస్ లో ఉంటారు కాబట్టి వారు ఎవరో అర్థం కాక ఇసుక అక్రమార్కులు దిక్కుతోచని స్థితిలో పరుగులు తీస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి పగలు రెవెన్యూ సిబ్బంది రోడ్లపై ఉండటంతో పెన్నా పరివాహక రైతులకు, నదీ ప్రియులకు నమ్మకం కలిగింది. ఎక్కడ ట్రాక్టర్ శబ్దం వినిపించినా వెంటనే ఫోన్ చేసి సమాచారం అందిస్తున్నారు. ఈ క్రమంలోనే నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసి మండల పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. వాటిని ఆర్టీఓకు అప్పగించి కోర్టుకు హాజరుపరుస్తామని తహశీల్దార్ ఉదయ్ శంకర్ రాజు తెలిపారు. రోడ్లపై ఇసుక ట్రాక్టర్లు కనిపించకుండా పోయాయని, దీంతో మండల వ్యవసాయ రైతులు తహశీల్దార్ కు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు, ఆయకట్టు సంఘం అధ్యక్షుడు రామాంజినేయులు మృతి పట్ల గుండుమల తిప్పేస్వామి సంతాపం



మడకశిర సెప్టెంబర్ 27 సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కొంకల్లు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, చెరువు సంఘం అధ్యక్షులు రామాంజినేయులు ఆదివారం మధ్య రాత్రిలో గుండెపోటుతో కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కొంకల్లు గ్రామానికి చేరుకుని రామాంజినేయులు భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీకి, గ్రామానికి రామాంజినేయులు అందించిన సేవలను స్మరించుకున్నారు. రామాంజినేయులు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ అపారమైన విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, న్యాయవాది శివకుమార్, మాజీ సర్పంచ్ సన్నమారప్ప, సీనియర్ టిడిపి నాయకుడు భీమరాజు, మండల పరిధిలోని టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని అర్పించారు.

ఘనంగా కళాజ్యోతి శత వార్షికోత్సవ వేడుకలు.

శ్రీ లలిత నాట్య కళా నికేతన్ శిష్య బృందం చే కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు.

నాట్య గురువులు బాబు బాలాజీ, రామ లాలిత్యను సన్మానించిన మంత్రి సత్య కుమార్ యాదవ్.

కళాజ్యోతి కమిటీ వారిచే శిష్య బృందం కు మెమెంటోలు అందజేత.





ధర్మవరం సెప్టెంబర్ 27 సాయంకాలం సీమ వార్త: ధర్మవరం పట్టణంలోని ఆధ్యాత్మిక సభలకు, నాటికలకు, ప్రముఖుల సన్మానాలకు వేదిక అయిన పట్టణానికి మణిహారంగా నిలిచిన కళాజ్యోతి శత వార్షికోత్సవం వేడుకల సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అయినా సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి విచ్చేసి కార్యక్రమంలో జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన కల్చరర్స్ ప్రోగ్రామ్స్ లో ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ, వారి కుమార్తె రామ లాలిత్య, మరియు శిష్య బృందం 15 మంది కూచిపూడి,భరతనాట్యం నాట్యాలను ప్రదర్శించారు. వీరి అభినయానికి ప్రేక్షకులనుండి హర్షద్వానాలు మిన్నంటాయి. కూచిపూడి భరతనాట్యం కళారులకు కళాజ్యోతి సంస్థ వారు నిర్వహించిన సన్మాన కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ ,జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీని మరియు గురువు రామ లాలిత్యని సన్మానించారు.వారి శిష్య బృందానికి సంస్థ డైరెక్టర్స్ చేతులు మీదుగా మామెంటోలు అంధ చేశారు.

సాయంకాలం దిన పత్రిక కథనానికి స్పందన





స్పందించిన మున్సిపల్ అధికారులు

హరిజనవాడ మురుగునీటి సమస్యకు పరిష్కార దిశగా అడుగులు

తాడిపత్రి, సెప్టెంబర్ 27 సాయంకాలం (సీమ వార్త): తాడిపత్రి పట్టణంలోని హరిజనవాడలో ఏళ్ల తరబడి వేధిస్తున్న మురుగునీటి సమస్యపై 'సాయంకాలం' దినపత్రికలో ప్రచురితమైన 'హరిజన వాడ..ఏదీ అభివృద్ధి జాడ..?' కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు.

కథనంతో కదలిక:

వర్షం వస్తే చాలు సిబి రోడ్ లోని లలిత మెగా మాల్ పక్కన సందు, నెంబర్ వన్ పెట్రోల్ బంక్ ఎదురు వీధుల్లో మోకాలు లోతున మురుగునీరు నిలిచి చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రాలేని పరిస్థితి, ఇళ్లలోకి మురుగునీరు చేరి దుర్వాసన, దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటూ సాయంకాలం పత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.

క్షేత్రస్థాయిలో పరిశీలన:

ఈ కథనంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది శుక్రవారం హరిజనవాడ, అంబేద్కర్ నగర్ కాలనీల్లో పర్యటించారు. డ్రైనేజీలు పూడికతో నిండిపోవడంతోనే నీరు నిలిచిపోతుందని గుర్తించారు. తక్షణ ఉపశమనంగా జెసిబి, మ్యాన్ హోల్ క్లీనింగ్ మిషన్ల సహాయంతో పూడికతీత పనులు చేపట్టి నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించారు.

శాశ్వత పరిష్కారానికి హామీ:

తాత్కాలిక చర్యలే కాకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన 39 కోట్ల రూపాయల రోడ్ల ఆధునీకరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా హరిజనవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.



సమస్యను వెలుగులోకి తెచ్చిన సాయంకాలం పత్రికకు, వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

స్థానిక ప్రజా సమస్యలపై సాయంకాలం పత్రిక ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని, అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో స్పందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

తాడిపత్రిలో న్యాయ సేవల విస్తరణ

హైకోర్టు చీఫ్ జస్టిస్ చేతుల మీదుగా నూతన కోర్టుల ఆవిష్కరణ





మూడు కొత్త కోర్టులు – వర్చువల్ గా ప్రారంభించిన చీఫ్ జస్టిస్ లీసా గిల్

తాడిపత్రి, సెప్టెంబర్ 27 సాయంత్రం (సీమ వార్త): తాడిపత్రి న్యాయవ్యవస్థ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచే విధంగా తాడిపత్రి నూతన కోర్టుల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మూడు అదనపు కోర్టు భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం 8:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీమతి జస్టిస్ లీసా గిల్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ మూడు కోర్టు భవనాలు న్యాయ సేవలకు మరింత బలం చేకూర్చనున్నాయి.

హైకోర్టు న్యాయమూర్తుల హాజరుతో ప్రత్యేక ఆకర్షణ

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైకోర్టు గౌరవ న్యాయమూర్తులు జస్టిస్ బి.ఎస్. భానుమతి, జస్టిస్ కె. సురేష్ రెడ్డి, జస్టిస్ చల్లా గుణరంజన్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. హైకోర్టు స్థాయి న్యాయమూర్తులు తాడిపత్రికి విచ్చేయడంతో న్యాయవాద వర్గాల్లో, న్యాయశాఖలో ఆనందం వెల్లివిరిసింది.

జిల్లా యంత్రాంగం, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

ఈ కార్యక్రమం అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి భీమారావు ఆధ్వర్యంలో, తాడిపత్రి బార్ అసోసియేషన్ సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.

కార్యక్రమంలో అనంతపురం జిల్లా జ్యుడీషియల్ అధికారులు, న్యాయశాఖ అధికారులు, కోర్టు సిబ్బంది, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన కోర్టుల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయడంలో తాడిపత్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు కీలక పాత్ర పోషించారు.

పెండింగ్ కేసులకు పరిష్కారం, ప్రజలకు వేగవంతమైన న్యాయం

తాడిపత్రి ప్రాంతంలో రోజురోజుకు పెరుగుతున్న కేసుల సంఖ్య, కక్షిదారుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు కోర్టుల ఏర్పాటు ఎంతో అవసరమైంది. నూతనంగా మూడు కోర్టులు అందుబాటులోకి రావడం ద్వారా పెండింగ్ కేసులు వేగంగా పరిష్కారం కావడంతో పాటు, సామాన్య ప్రజలకు సత్వర న్యాయం అందనుందని న్యాయ నిపుణులు పేర్కొన్నారు. "కోర్టు భవనం అనేది కేవలం ఒక నిర్మాణం కాదు, న్యాయం కోసం వచ్చే ప్రతి సామాన్యుడికి అది నమ్మకానికి ప్రతీక. ఈ నూతన భవనాల ద్వారా తాడిపత్రి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన న్యాయ సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడింది" అని ఈ సందర్భంగా న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ కు, హైకోర్టు న్యాయమూర్తులకు, జిల్లా న్యాయశాఖ అధికారులకు, సహకరించిన అన్ని శాఖల అధికారులకు తాడిపత్రి బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

కరువు మండలాలుగా ప్రకటించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

జిల్లాకు ప్రత్యేక కరువు ప్యాకేజీ ప్రకటించాలని సీపీఎం డిమాండ్



సోమందేపల్లి సెప్టెంబర్ 27 సీమ వార్త సాయంత్రం. జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న జీపు జాత యాత్ర ఆదివారం సోమందేపల్లికి చేరుకోగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన బహిరంగ సమావేశంలో రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి హరి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు నెల కొన్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒకటో తేదీ నాడే కరువు మండలాలను ప్రకటిస్తామని చెప్పిన పాలకులు, గత నాలుగు నెలలుగా నిమ్మకు నీరెత్తెనట్లు వ్యవహరిస్తూ మొద్దు నిద్రపోతున్నారని విమర్శించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్ర కరువు ఏర్పడుతుందని పర్యా వరణవేత్తలు ముందస్తుగా హెచ్చరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనే అత్యంత లోటు వర్షపాతం 65 శాతం ఒక్క ఈ జిల్లాలోనే నమోదయిందని ప్రభుత్వ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయని జిల్లాలో 12.60 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా కేవలం 2.74 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందని ఆ సాగైన పంట కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని దానికితోడు ఇటీవల తుఫాను వల్ల బోర్ల కింద వేసిన పంటలు తడిసి రైతులకు తీరని నష్టం వాటిల్లిందని తెలిపారు. భూగర్భ జలాలు 10 మీటర్లకు పైగా పడిపోయి పండ్ల తోటలు పూర్తిగాదెబ్బతిన్నాయని జిల్లాలోని 826 గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, పశువులకు, గొర్రెలు, మేకలకు మేత, నీళ్లు దొరకక పాడి రైతులు, పశు పోషకులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇలాంటి దుర్భర పరిస్థితులలోకేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని చెబుతున్నారని అయితే ప్రస్తుతం పండ్ల తోటల రైతులు కరువు తాకిడికి కోట్లాది రూపాయలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వకుండా ఎప్పుడో నిర్మించే హబ్‌ల గురించి మాట్లాడటం వల్ల రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేదని స్పష్టం చేశారు. కావున జాతీయ విపత్తు కింద సత్యసాయి జిల్లాకు రూ"20,000 కోట్ల ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలో వ్యవసాయం తర్వాత అత్యధిక ప్రాధాన్యత ఉన్న చేనేతలను ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఈ మధ్యకాలంలో విడుదల చేసిన నేతన్న సేవ నాయకులకు సేవగా మార్చారని చేనేత లబ్ధిదారులు కార్యాలయాలు చుట్టూ నాయకులు చుట్టూ తిరుగుతున్నారని అర్హులైన చేనేతలందరకు వెంటనే నేతన్న సేవ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాబు,గోరంట్ల కమల్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు లక్ష్మీనారాయణ, కొండా వెంకటేష్, రవి, కిష్టప్ప, జింక నాగరాజు, నాగభూషణ, గోవిందప్ప, తదితర మండల కమిటీ సభ్యులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881